కర్నూలు | నంద్యాల
వార్త
31 జూలై , 2023 సోమవారం పేజీలు 4


# బండిఆత్మకూరు పోలీసుస్టేషన్ ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ

**- స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని పోలీసులపై మండిపడ్డ ఎస్పీ**



**బండిఆత్మకూరు, జులై 30, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు పోలీసుస్టేషన్‌ను నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సైబర్ క్రైంలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కా రానికి కృషి చేయాలని ఆదేశించారు.



అనంతరం పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని సిబ్బందిపై ఎస్పీ మండిపడ్డారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్పీ వెంట తాలూకా సీఐ రవీంద్ర, ఎస్పీ సీసీ నాగరాజు, ఎఎస్సై అక్బర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్న దర్శనానికి.. కిక్కిరిసిన క్యూలైన్లు..!

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై30, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైల మహపుణ్య క్షేత్రం ఆదివారంనాడు శ్రీశైల మల్లన్న దర్శనానికి క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు వర్షాబావం ఉన్నా కూడా శ్రీగిరి క్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనాబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్. లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.



## అధినేతలకు కేంద్రీకృతమైన కోట్ల కుటుంబం :



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడులు కోట్ల కుటుంబాలపైనే రాజకీయాల వ్యూహాలను కే ంద్రీకరిస్తు న్నారు. ప్రస్తుతం ఈ కుటుంబంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడుగా మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి కొనసాగుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికలల్లో కర్నూలు పార్లమెంట్ స్థానంతో పాటు ఆలూరు అసెంబ్లీ స్థానంను కోట్ల సుజాతమ్మకు కోడుమూరు అసెంబ్లీ స్థానంను తాను సూచించిన అభ్యర్థికే టిక్కెట్లను కేటాయించాలని గత కొంత కాలంగా ఈ విషయంపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో పలు దఫాలుగా కోట్ల సూర్య మంతనాలు జరిపినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై బాబు ఇంత వరకు కోట్ల నిర్ణయంపై పచ్చజెండా ఊపలేదు. ఒక వైపు ఎన్నికల సమయం దగ్గర పడుతున్నడంతో ఇటీవల మరో మారు బాబుతో కోట్ల సూర్య ప్రస్తావన తీసుకొచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంకనూ తన అభ్యర్థననూ తాస్తారం చేయవద్దని కూడా బాబుతో చెప్పినట్లు వినికిడి. కోట్ల సూర్య అభ్యర్థనపై బాబు త్వరలో వెళ్లడిస్తానని చెప్పినట్లు ఇక్కడి టీడీపీ శ్రేణుల్లో ఒక నేత వెళ్లడించారు. దీంతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కర్నూలు పార్లమెంట్ రాజకీయాలపై పదునుపెట్టే పరిస్థితులు ఏర్పడనున్నాయి. కోట్ల సూర్య అభ్యర్థనపై బాబు తీసుకునే నిర్ణయాలపైనే రాజకీయాలకు మరింత పదునెక్కనున్నాయి. ఆ నిర్ణయంపైనే రాజకీయ సమీకరణలు చోటుచేసుకునే పరిస్థితులు ఉన్నాయి...

# ఎవ్వరూ.. ఎక్కడెక్కడా..!

- రాజకీయాలు వేడెక్కుతున్నా... ఇంకా టీడీపీలో ఖరారు కానీ బెర్తులు .!
- స్థానాల కేటాయింపుపై అధినేత బాబుతో కోట్ల భేటి ..!
- కోట్ల కుటుంబాలపైనే సుడులు తిరుగుతున్న రాజకీయాలు
- మారుతున్న రాజకీయ సమీకరణలు..!

• వివరాలు 2లో

ముందస్తా .. సార్వత్రిక ఎన్నికలా ... అనే దానిపై అన్ని రాజకీయ పార్టీలు సమరానికి సిద్ధం అవుతూ ... ఎన్నికల కదనరంగానికి రోజులు లెక్కగడుతున్నారు. దీంతో అంతటా రాజకీయాలు వేడెక్కాయి. ఈ ఎన్నికలకు ఇటు అధికార పక్షం అటు ప్రతిపక్ష పార్టీల అధినేతలు అంతా ఎన్నికల వ్యూహాలపైనే పదునుపెడుతున్నారు. వైనాట్ 175 అంటూ అధికార పక్షం ఒక వైపు పావులు కదుపుతూ రాష్ట్రంలో బలమైన క్యాడర్‌ను రంగంలోకి దింపి మరో సారి అధికారాన్ని దక్కించుకునే ప్రయాత్నాలు చేయడంలో జోష్ పెంచుతోంది. ఆ స్పీడ్‌ను అధికమించేందుకు జాతీయ తెలుగు దేశం పార్టీలో మాత్రం జోష్ పెంచడం లేదనేది సర్వత్రావ్యక్తం అవుతోంది. వచ్చే ఎన్నికలల్లో వైకాపా,టీడీపీ పార్టీలు సవాలుగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నియామకాలపై రెండు పార్టీల్లోను అధినేతలు తర్జనభర్జనలు చేస్తున్నడంతో స్వంత పార్టీల్లోనూ నేతల మధ్య సమన్వయం లోపించే పరిస్థితులు ఏర్పడుతున్నడంతో అక్కడ .. ఇక్కడా కూడా రాజకీయ సమీకరణలు మారే పరిస్థితులు కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

కోడుమూరు, ప్రభాతవార్త ః

## తటస్థంగా ఉన్న కోట్ల హరి త్వరలో తెరపైకి..



గత దశాబ్ద కాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న సినియర్ రాజకీయ నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి త్వరలో మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిసింది. గత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పత్తికొండ స్థానంకు వైకాపా నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తరువాత నుంచి కోట్ల హరి వ్యవసాయం పనులు చేసుకుంటూ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ఈ విషయంపై కోట్ల హరి వర్గం నుంచి వస్తున్న ఒత్తిడిపై వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అయితే..

## ఎమ్మిగనూరు అసెంబ్లీ.. స్థానంను అభ్యర్థిస్తున్న కోట్ల హర్ష



వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల కోసం అభ్యర్థుల బెర్తులను ఖరారు చేసుకునే పనిలో అధినేతలు మల్లాగల్లాలు పడుతున్నారు. ఈ ఎన్నికలను గత అసెంబ్లీ ఎన్నికలల్లాగే వైకాపా,టీడీపీ పార్టీలు సవాళ్లకు ప్రతి సవాళ్లుగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఎన్నికల వ్యూహాలు ఎలా ఉన్నా .. కర్నూలు జిల్లాలో జరిగే ఎన్నికలపైనే అందరికి ఆసక్తి కనపబడుతోంది. కర్నూలు జిల్లా దేశ రాజకీయాలల్లో ఒక ప్రత్యేక స్థానం సంచరించుకుందంటే ఈ ప్రాంతంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కోట్ల కుటుంబం అని చెప్పక..

## సంగమేశ్వరం గర్భాలయ ముఖమండపం పైకి..

# కృష్ణజలాలు..!



**కొత్తపల్లి, జూలై 30, ప్రభాతవార్త:** సంగమేశ్వరం గర్భాలయ శిఖరం ఎత్తు వరకు ఆదివారం కృష్ణాజలాలు చేరాయి. ఎగువ నుంచి శ్రీశైల జలాశయానికి వరద పోటెత్తడంతో శ్రీశైల జలాశయ నీటి మట్టం ఆదివారం సాయంత్రానికి 847 అడుగులకు చేరుకుంది. దీంతో ఆలయ ముఖమండపం పైకి కృష్ణమ్మ చేరింది. శనివారం కంటె నేడు వరద ప్రవాహం తగ్గడంతో ప్రతి మూడు గంటలకు ఒక్కసారి 15 అడుగుల మేర నీరు పెరుగుతున్నది. శ్రీశైల జలాశయ నీటి మట్టం 865 అడుగులకు చేరితే సంగమేశ్వర ఆలయం పూర్తిగా జలాదివాసమౌతుంది. ఇలాగే వరద కొనసాగితే రెండు మూడు రోజుల్లో ఆలయం పూర్తి కృష్ణమ్మ ఒడిలోకి చేకరు కుంటుందని స్థానికులు చెబుతున్నారు. ఎగువ నున్న ఉమామహేశ్వర ఆలయం పుష్కరఘాట్ మెట్లవరకు నీరు చేరాయి. కృష్ణానదిలో మండపం వరకు మునిగిన ఆలయం కనువిందు చేస్తుండడంతో సందర్శకులు తరలి వస్తున్నారు. దీంతో నది తీరం వెంబడి సందడి వాతావరణం నెలకొంది.

# టమోటా ధర.. ఇంకా పైపైకే...!

తగ్గేది ఎప్పుడంటూ ఎదురుచూస్తున్న సామాన్య జనం ఎన్నడూ లేని విధంగా టమోటా ధర పెరిగింది. కిలో టమోటా ధర డబుల్ సెంచరీకి చేరువ అవుతుంది. వినియోగదారులకు భారంగా మారింది. గత నెల రోజులుగా టమోటా ధర పెరుగుతూనే ఉంది. కేంద్ర, ర్త్రాష ప్రభుత్వాలు ప్రత్యేక కౌంటర్ల ద్వారా సబ్సిడీతో అమ్మకాలు నిర్వహిస్తున్నాయి. కానీ, అవి ఏ మాత్రం వినియోగదారులకు సరి పోవటం లేదు. ఓపెన్ మార్కెట్ లో ధర ప్రస్తుతం రూ 190కి చేరింది. అయితే ఇంతగా ధర ఎప్పుడు ఉండే పరిస్థితి లేదు.




కర్నూలు ప్రభాతవార్త ః

**టమోటా కొత్త రికార్డు :**
టమోటా ధర రికార్డు క్రియేట్ చేసింది. మదనపల్లి మార్కెట్ చరిత్రలో ఎన్నడూ లేనంతగా టమోటా ధర పలుకుతోంది. నాణ్యమైన టమోటా ధర రూ 170కి చేరింది, ఈ నెల 26న కిలో రూ 168 వరకు పలికిన ధర ఆమాంతంగా పెరిగింది. శనివారం 253 టన్నుల సరుకునే రైతులు యార్డుకు తీసుకొచ్చారు. మొదటి రకం కిలో రూ 160 నుంచి రూ 170, రెండో రకం రూ 120 నుంచి రూ 156 వరకు పలికింది. 25 కిలోల క్రేట్ ధరను రూ 4,200 నుంచి రూ 4,900 మధ్య కొన్న వ్యాపారులు ఇతర నగరాలకు ఎగుమతి చేస్తున్నారు. మరో నెల రోజులు ఇలాగే విజయవాడ, విశాఖ, నెల్లూరు, తిరుపతితో పాటుగా చెన్నై, ఢిల్లీ, కోల్ కతాలకు ఎగుమతి చేస్తున్నారు. మదనపల్లె మార్కెట్ పరిధిలో మార్చి, ఏప్రిల్, మే, జూన్, జూలై నెలల్ని సీజన్ గా పరిగణిస్తారు. దేశ వ్యాప్తంగా ఇప్పుడు మదనపల్లె నుంచే టమోటా ఎగుమతి అవుతోంది. మదనపల్లె పరిధిలోని 500 ఎకరాల నుంచే దిగుబడి వస్తోంది. జూన్ 15 నుంచి జూలై వరకు మదనపల్లె పరిధిలో రెండు వేల ఎకరాల్లో రైతులు టమోటా సాగు వేసారు. ఈ దిగుబడులు 40 రోజుల్లో వస్తాయని, ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో పూత దశలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

**మదనపల్లెలో అత్యధిక ధర :**
ప్రస్తుతం ఉన్న ధరలు హెచ్చు తగ్గులతో ఆగస్టు నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్రం టమోటా సబ్సిడీ ధరలకు అందించేందుకు ముఖ్యమైన నగరాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా అమ్మకాలు సాగిస్తున్నా.. అవి ఏ మాత్రం డిమాండ్ కు అనుగుణంగా లేవు. ఏపీ ప్రభుత్వ రైతు బజార్ల ద్వారా అమ్మకాలు సాగిస్తోంది. సబ్సిడీ ధరకు టమోటాలు విక్రయించే కేంద్రాల వద్ద పెద్ద సంఖ్య లో క్యూ లైన్లు కనిపిస్తున్నాయి. టమోటా సాగు చేసిన రైతులు మాత్రం కోటీశ్వరులు అవుతున్నారు. కొనుగోలు చేయాలనుకొనే వినయోగదారులకు మాత్రం భారం తప్పటం లేదు. మరో నెల రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

పలు చోట్లు కిలో టమాటా రూ.150 నుంచి రూ.200 కూడా పలుకుతున్నాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లె వ్యవసాయ మార్కెట్ లో టమాటా ధర రికార్డు ధర పలికింది. కిలో టమాటా రూ.124 లకు పెరిగింది. సాధారణంగా మదనపల్లె మార్కెట్ కు రోజుకు 1500 టన్నుల టమాటా వస్తుంది. గురువారం 700 టన్నుల టమాటా రావడంతో ధర భారీగా పెరిగింది. టమాటా దిగుబడి తగ్గడం.. పలు రాష్ట్రాల్లో వర్షాలకు టమాటా పంటలు దెబ్బతనడంతో ఈ పరిస్థితి ఏర్పాడినట్లు కూరగాయల వ్యాపారులు చెబుతున్నారు. టమాటాలు మాత్రమే కాదు పచ్చి మిర్చి ధర కూడా పెరిగింది. పచ్చి మిర్చి కిలో రూ.100 నుంచి రూ.120 వరకు పలుకుతోంది. మిగతా కూరగాయల రేట్లు కూడా భారీగా పెరిగాయి. పాలకూర, తోటకూర, గోంగూర, పొన్నగంటికూర, బచ్చల కూర, మెంతికూర, కొత్తిమీర, బచ్చల్ కూర, గంగవెల్లికూరల ధరలు భారీగా పెరిగాయి. కొత్తిమీర, పుదీనా ధరలు కూడా అంతే ఉన్నాయి. , కాకరకాయ రూ. 100, వంకాయ రూ. 80, బీరకాయ రూ.80, క్యారెట్ రూ.80, దిండకాయ రూ.80, ఉల్లిగడ్డ రూ.30, బెండకాయ రూ. 80, అలచంద రూ.80, దొసకాయ రూ.60, గోరుచిక్కుడ రూ. 80 గా ఉన్నాయి. అటు కోడికూర, కోడి గుడ్డు ధరలు కూడా బాగానే ఉన్నాయి.

2లో

## 846 అడుగులుగా..

# శ్రీశైలం నీటిమట్టం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై30, ప్రభాతావార్త**

శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి 846.70 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 73.2313 టియంసిలుగా నమొదు అయింది. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల క్రస్ట్‌గేట్లను మూసివేయడం జరిగింది. కేవలం విధ్యుత్ ఉత్పత్తి గుండా 41,252 క్యూసేక్కుల నీరు ఇన్‌ఫ్లో వచ్చిచేరుతుంది. సుకేంసుల నుండి 1310 క్యూసేక్కుల నీరు వచ్చిచేరుతున్నాయి. మొత్తం 42,562 క్యూసేక్కుల నీరు జలశయంకు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరాయి. శ్రీశైలం జలవిధ్యుత్ కేంద్రాల్లో ఎటువంటి ఉత్పత్తి జరగడం లేదు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మిడుతూరు, జూలై30, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరుకు చెందిన వివాహిత మహిళ కృపావరమ్మ శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. మృతురాలితోపాటు మరికొందరు ఆటోలో మాసపేట గ్రామం వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# కొలను భారతి క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు

**కొత్తపల్లి, జూలై30, ప్రభాతవార్త ;** కొలను భారతి క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి కుటుంబసమేతంగా ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా ఆయనకు ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కొలను భారతి అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం సప్తశివాలయలను దర్శించుకున్నారు. కొత్తపల్లి జడ్పీటీసీ సభ్యులు సోములసుధాకర్‌రెడ్డి ఆయనకు శాలువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్, మండల సచివాలయ కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి, మాజిమండల ఉపాధ్యక్షులు మాభాష వైకాపా నాయకులు నారాయణరెడ్డి, నాగఎల్లయ్య, శివయ్య, రమణ, సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విరుపాపురంలో లోపించిన పారిశుద్ధ్యం..

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

హాలహర్వి, జూలై 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో పారిశుద్ధ్య లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కురిసిన వర్షాల కారణంగా రోడ్లపై వర్షపునీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్యం లోపం వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లపై మురికినీరు ప్రవహిస్తుండడంతో రోడ్లన్నీ బురదగా ఉన్నాయి. రోడ్లపై తిరగాలన్నా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికినీరు రోడ్డుపైనే నిల్వ ఉంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్యం లోపం వల్ల రాత్రి పూట విపరీతమైన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోకపోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపిడిఓ ఆంటోనిని వివరణ కోరగా విరుపాపురం గ్రామంలో పారిశుద్ధ్య నివారణ పనులు చేపడుతున్నామన్నారు. కురువ కాలనీ, ఎస్‌సి కాలనీలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం నిధుల కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. నిధులు మంజూరు అయిన వెంటనే సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.



# మొహరం వేడుకల్లో వలగొండలో ఇరువర్గాల ఘర్షణ

## - 16మందికిపైగా గాయాలు,27మందిపై ఎస్సి,ఎస్టి కేసు,మరో 13మందిపై కేసు నమోదు





**ఆస్పరి, జూలై 30, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వలగొండ గ్రామంలో మొహరం వేడుకల సందర్భంగా ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఆదివారం తెల్లవారుజామున గ్రామంలో పీర్లగుడి దగ్గర పెద్దసెరిగేసు పురస్కరించుకుని గ్రామస్తులంతా కలిసి సావుసోని ఆడుతుండగా ఒకరినొకరు కాలు తొక్కుకోవడంతో ఇరువర్గాలు గొడవ పడ్డారు. ఎస్సి వర్గానికి చెందిన వారిని అగ్రవర్ణాల వారు సావుసోను ఆడకూడదని రాళ్లతో దాడి చేసుకున్నారు. ఇరువర్గాల వారు గొడవ పడడంతో ఈ గొడవలో కారం చల్లుకున్నారు. ఈ గొడవను ఆపేందుకు వెళ్లిన పోలీసులపై కూడా కారం చల్లారు. ఇరువర్గాలు రెచ్చిపోయి ఇళ్లు, వాహనాలపై దాడులు చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ దాడుల్లో ఎస్సి వర్గానికి చెందిన పరషన్న, రేణుకమ్మ, యల్లప్ప, రాముడు, పుష్పావతి, దిద్ది రేణుకమ్మలకు తీవ్ర గాయాలు కాగా మరో ఐదు మందికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. కర్నూలులో చికిత్స పొందుతున్న ఎస్సి వర్గం వారిని ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు. అదేవర్గానికి చెందిన ఉచ్చీరప్ప, అంజినయ్య, అంజలి, రాధిక, హనుమంతులు తీవ్రంగా గాయపడ్డారు. వారు ఆదోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పీర్ల చావడి వద్ద గ్రామస్తులతో మాట్లాడి దాడికి గల కారణాలు తెలుసుకుని పీర్ల దేవుళ్లను యేటికి పంపాలని ఆదేశించారు. గ్రామంలో పోలీస్ పికెటింగ్ నిర్వహించారు. సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వరప్రసాద్, నాగేంద్ర, రమేష్‌బాబు, పోలీస్ సిబ్బంది గ్రామాన్ని పర్యవేక్షించారు. గత కొద్దిరోజుల క్రితం గ్రామంలో ఇరువర్గాలు గొడవ పడగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చిన పండుగ సమయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుందని ముందుజాగ్రత్త తీసుకుంటే బాగుండేదని గ్రామస్తులు వాపోయారు. ప్రధానంగా నాగేంద్రయ్య, అంజినేయ, లక్ష్మినారాణ, గజేంద్ర, శీనుతో పాటు మరో 22మంది మీద ఎస్సి ఎస్టి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే 13మంది ఎస్సిలపై కేసు నమోదు చేశామన్నారు. పీర్లపండుగ సందర్భంగా అలాయి గుంత వద్ద సావుసోను ఆడుతుంటే ఎస్సి వర్గానికి చెందిన వారు గొడవ పడ్డారని భాదితుడు అంజినేయ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు హరిజన పరుశు రాముడు, పెద్దరంగన్న, వీరకుమార్, శేఖర్, రామకృష్ణ, హనుమన్నతో పాటు మరో 7మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అంకాళమ్మ అమ్మవారికి బోనం సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు, జులై30, ప్రభాతవార్త**

మూళ నక్షత్రం సందర్భంగా లోకకల్యాణం కోసం ఆదివారంనాడు శ్రీశైల మహక్షేత్రగ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి దేవస్థానం తరుపున బోనం సమర్పించబడింది. ఈ సందర్భంగా అంకాళమ్మ అమ్మవారికి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ ఉదయం ఆలయ మహద్వారం నుంచి కార్యనిర్వహణాదికారి ఎస్. లవన్న స్వామివారి ప్రధానార్చకులు శివప్రసాద్‌స్వామి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు పి. మార్కెండేయశాస్త్రి, ఆలయ సహయ కార్యనిర్వహణాదికారి ఐ.ఎన్.వి. మోహన్, పలువురు అర్చకస్వాములు, వేదపండింతులు సంప్రదాయబద్ధంగా నూతన పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు, ఫలపుష్పాలు, నివేదన మొదలైనవాటితో అంకాళమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. తరువాత అంకాళమ్మ అమ్మవారికి విశేషంగా పూజాదికాలు జరిపి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముందుగా సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, జనులందరికి ఆయురారోగ్యాలు చేకూరాలని ఈ సంకల్పములో చెప్పబడింది. తరువాత అంకాళమ్మ అమ్మవారికి విశేషపూజాదికాలతో బోనం సమర్పించబడింది. కాగా అంకాళమ్మఅమ్మవారికి దేవస్థానం తరుపున బోనం సమర్పించబడం ఇదే మొట్టమొదటిసారి. ఇక మీదట కూడా ప్రతి సంవత్సరం కూడా అంకాళమ్మ కూడా అమ్మవారికి బోనం సమర్పించడం జరుగుతుంది.

# ఎవ్వరూ.. ఎక్కడెక్కడా..!

(మొదటి పేజీ తరువాయి ) :

### తటస్థంగా ఉన్న కోట్ల హరి త్వరలో తెరపైకి..

మరో సారి రాజకీయ అరంగ్రేటం చేసేందుకు కోట్లహరి సిద్ధం అయినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి అనేది ఇంకా స్పష్టత రాలేదు. మరో మారు తెరపైకి వస్తున్న కోట్ల హరిచక్రపాణిరెడ్డి ఈ నెలాఖరుల్లోగా ఏ ... రాజకీయ పార్టీ అనేది .. పేరును ఖరారు చేస్తున్నారని ఆయన వర్గీయులు తెలుపుతున్నారు.

### ఎమ్మిగనూరు అసెంబ్లీ.. స్థానంను అభ్యర్థిస్తున్న కోట్ల హర్ష

తప్పదు. నేడు ఆ కుటంబాలకు చెందిన నేతలపైనే వైకాపా, టీడీపీ పార్టీల అధినేతలు ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే అంచెలంచెలుగా ఎదుగుతూ రాజకీయాలలోకి దూసుకుపోతున్న కర్నూలు కుడా చైర్మన్, కోడుమూరు వైకాపా సమన్వయకర్త కోట్లహర్షవర్ధన్‌రెడ్డి కూడా వచ్చే ఎన్నికలల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని సమచారం. ఇది వరకే తన ప్రస్తావనను వైకాపా రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకుపోయినట్లు తెలిసింది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కోట్ల హర్షకు మంచి పట్టు ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎమ్మిగూనూరుకు ఎర్రకోట కేశవరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మిగనూరు స్థానం నుంచి ప్రతి పక్షపార్టీకి గట్టి పోటీ ఇవ్వాలంటే యువనేత కోట్ల హర్షనే ధీటైన అభ్యర్థి అని ఆ పార్టీలోని కీలక నేతలు అధిష్టానం దృష్టికి తీసుకుపోయినట్లు విశ్వసనీయ సమచారం.

# టమోటా ధర.. ఇంకా పైపైకే...!

(మొదటి పేజీ తరువాయి ) :

కూరగాయల రేట్లు పెరగడంతో చాలా మంది వినియోగదారులు కూరగాయలను కొనడం తగ్గిస్తున్నారు కిలో కొనేవారు అర కిలో కొంటున్నారు. టమాటా ధరలు తగ్గాలంటే నెల నుంచి రెండు నెలలు పట్టే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. టమాటా పంట వేస్తే క్రాఫ్ రావడానికి 60 రోజుల సమయం పడుతుందని చెబుతున్నారు. అప్పటి వరకు ధరల మోత తప్పదని హెచ్చరిస్తున్నారు. మరో వైపు చికెన్, కోడి గుడ్డు రేట్లు కూడా ఎక్కుగానే ఉన్నాయి. కిలో చికెన్ రూ.280 నుంచి రూ.300 ఉండగా.. కోడి గుడ్డు ఒక్కటి రూ.6 నుంచి రూ.7 ఉంది. కూరగాయల ధరలు పెరడంతో చాలా మంది సామాన్యులు పప్పుల వైపు మొగ్గు చూతుపున్నారు. అయితే పప్పుల ధరలు కూడా ఏం తక్కువగా లేవు. ఈ పరిస్థితులలో సామాన్యుడు ఏమి కొనలేని పరిస్థితిలో ఉన్నాడు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

## - మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు, జూలై 30, ప్రభాతవార్త :** దేవాలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మంత్రి గుమ్మనూరు జయరాం స్వగ్రామమైన గుమ్మనూరు గ్రామంలో ఉన్న శివాలయం దేవాలయ అభివృద్ధి కోసం రూ.5లక్షలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ గత మూడురోజుల నుండి తన స్వగ్రామమైన గుమ్మనూరు గ్రామంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి మొహరం పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. గ్రామంలో ఉన్న శివాలయం దేవాలయ నిర్మాణ పనులు మరియు అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేయాలని గ్రామపెద్దలు మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందించిన మంత్రి జయరాం వెంటనే రూ.5లక్షల విరాళం అందచేశారు. అలాగే మొహరం పండుగ గ్రామంలోని ప్రజలందరి సహకారంతో ప్రశాంతంగా ముగిసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా పారా రాఘవేంద్ర ఎన్నిక

**మద్దికెర, జూలై 30, ప్రభాతవార్త**



ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా మండలానికి చెందిన పారా రాఘవేంద్రను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారా రాఘవేంద్ర మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా భాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగల జాతికి జిల్లాలో నలుమూలలనైనా అన్యాయం జరిగినా తక్షణమే స్పందించి వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తానన్నారు. రాష్ట్ర కమిటీ భవిష్యత్తులో ఏవిధమైన ఉద్యమ కార్యక్రమాలు చేపట్టినా దానికి అనుకూలంగా స్పందించి ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాడిపంటలతో దేశం సమృద్ధిగా వర్ధిల్లాలని కోరుతూ గంగమ్మ తల్లికి పూజలు



**నంద్యాల టెక్కె, జులై 30, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో సమృద్ధిగా వర్ధిల్లాలని కోరుతూ గంగమ్మ తల్లికి రజక సంఘీయులు పూజలు నిర్వహించారు. నంద్యాల పట్టణం విశ్వనగర్ కాలనీకి చెందిన రజక సంఘీయులు ఆదివారం స్టేట్ బ్యాంక్ కాలనీలోని గంగమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈసందర్భంగా రజక సంఘీయుల నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది రజక సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు పంటలను సాగు చేసుకుని పాడిపంటలతో సమృద్ధిగా వర్ధిల్లాలని దేశప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ గంగమ్మ తల్లిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకుఉలు పెద్ద తిమ్మయ్య, నరసింహులు, మధు, రంగనాయకులు, జయరాముడు, రాము తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిల్లేకల్లు కూరగాయల మార్కెట్ వేలం

**ఆస్పరి, జూలై 30, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో దినసరి కూరగాయల మార్కెట్ వేలంపాట నేడు(సోమవారం) నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శీను ఆదివారం తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు రూ.1లక్ష డిపాజిట్, లక్ష రూపాయల సాల్వెన్స్ సర్టిఫికేట్ తీసుకురావాలన్నారు.

# మణిపూర్‌లో మహిళల పై దాడి చేసిన వారిని శిక్షించాలి




**బనగానపల్లె, జూలై30, ప్రభాతవార్త:** మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను శిక్షించాలని బనగానపల్లె జమాతే ఇస్లామి హింద్, హిందు, ముస్లిం, క్రైస్తవ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జమాత్ ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో స్తానిక ఖాన్ రైస్‌మిల్ నుండి పెట్రోల్ బంకు కూడలి వరకు మానవతా రా ్యలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ సభ్యులు, ముస్లిం, క్రైస్తవ, హిందు సంఘాల నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళల పై దాడులకు పాల్పడుతున్న వారిని శిక్షించాలని, మహిళలకు, మైనార్టీలకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ ర్యాలీలో జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు మీర్జా అలీబేగ్, ఫాదర్ రమేష్, ఫాస్టర్లు ఆల్బర్ట్, మనోజ్, ఐవైఎం, ఎస్ఐవో, ఎంపీజే, డబ్ల్యూపీఐ, ఆర్గనైజర్లు, పెద్ద సంఖ ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ పికెటింగ్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**గడివేముల, జూలై30, ప్రభాతవార్త ;**



మండలంలోని పెసరవాయి గ్రామంలోని ఫ్యాక్షన్ పికెట్‌ను ఆదివారం రాత్రి జిల్లా ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్షన్ పికెట్‌లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా చూడాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎస్పీ వెంట పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్పీ సీసీ నాగరాజు తదితరులు ఉన్నారు.




# శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై30, ప్రభాతవార్త**



లోక కల్యాణం కోస ం దేవస్థానం ఆది వారం నాడు రాత్రి శ్రీస్వామి అమ్మ వార్లకు పల్లకీ ఉత్స వం నిర్వహిం చడం జరిగింది. ఈ పల్లకీ ఉత్స వం ప్రతి ఆదివారం పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించ బడుతోంది. ఈ కార్యక్రమం లో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వా ములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగానలి మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తు లను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై30, ప్రభాతవార్త**

లోక కలా ్యణం కొసం దేవస్థానం సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకొని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.




# మహిమాన్వితుడు 'మల్లేశ్వరుడు'

**కొలిమిగుండ్ల, ప్రభాతవార్త**







మండలంలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో గల నేలబిలం మల్లేశ్వరస్వామి కోట్లాది మంది ప్రజల ఆరాధ్యదైవంగా వెలుగొందుతున్నాడు. మండలంలోని అతిపురాతన దేవాలయాల్లో నేలబిలం మల్లేశ్వరస్వామి ఆలయం ప్రత్యేక చరిత్ర కలిగినదిగా ఈ ప్రాంతవాసులు పేర్కొంటారు. మండల ప్రజలతోనే కాక అనంతపురం, కడప, కర్ణాటక, తదితర ప్రాంతాల ప్రజలచే కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్యదైవంగా మల్లేశ్వరస్వామి పూజలందుకుంటున్నాడు. బందార్లపల్లె గ్రామానికి దూరంగా గుహల ప్రాంతంలో వెలసిన శ్రీ నేలబిలం మహిమాన్వితమైన శైవక్షేత్రంగా విరాజిల్లుతోంది. ముఖ్యంగా కార్తీకమాసంలో వివిధ ప్రాంతాల నుంచి అత్యధికసంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయం కార్తీకమాసాంతం కిక్కిరిసిపోతుంది. కార్తీకమాసంలో చివరి సోమవారం నేలబిలం మల్లేశ్వరస్వామి రథోత్సవం, కళ్యాణం కన్నులపండువగా కిక్కిరిసిన భక్తుల మధ్య అంగరంగవైభవంగా జరుగుతుంది. తిరుణాలను చూడడానికి రెండు కన్నులు చాలవనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆలయ ఆవరణంలో ఉన్న గుహల్లో పూర్వకాలంలో మునీశ్వరులు తపస్సు చేసేవారని అదే సమయంలో మల్లేశ్వరస్వామిని దర్శించుకునే వారని ప్రతీతి. ఇప్పటికి కూడా ఈ గుహల్లో మునీశ్వరులు సంచరిస్తుంటారని వారి తపఃసిద్ధి వల్లే ఈ ఆలయం భక్తుల ఆరాధ్యదైవంగా వెలుగొందుతోందని మల్లేశ్వరస్వామి భక్తుల అపారనమ్మకం.

**ఆలయచరిత్ర :** నేలబిలం సమీపంలోని పంటపొలాల్లో ప్రతిరోజు రాత్రి సమయాల్లో ఒక ఆవు వచ్చి రైతులు సాగు చేసిన పంటను తినివేస్తుండేది. పగలంతా పంటపొలాల్లో ఉంటూ పంటను కంటికిరెప్పలా కాపాడుకున్న రైతులకు రాత్రి సమయాల్లో ఇలా పంటలను పాడు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా చింతిస్తూ ఎలాగైనా ఆ ఆవును బంధించాలని ఓ రాత్రి కాపుకాశారు. యధాప్రకారం ఆవు వచ్చి పంటను తిని సమీపంలోని బిలంలోకి వెళ్లింది. కాపుకాసిన రైతులు ఆవు వెంట వెంబడించి బిలంలోకి వెళ్లగా అక్కడ మునీశ్వరులు రైతులకు కనబడినట్లు చెబుతారు. ఇదే బిలంలో మునుల శిష్యుడైన రెండవ ఋషి కళ్యాణస్వామి ఇక్కడే జీవసమాధి చెందారు. దీంతో సమీప బందార్లపల్లె గ్రామప్రజలు కళ్యాణస్వామిని తమ ఇంటి దైవంగా ఆరాధిస్తున్నారు. గ్రామంలో నివసించే ప్రజలు ఎక్కువగా తమ పిల్లల పేర్లను సైతం కళ్యాణస్వామి పేరు వచ్చే విధంగా పెట్టుకుంటూ స్వామి పై తమకున్న భక్తిని చాటుకుంటున్నారు. మహిమాన్వితమైన నేలబిలం మల్లేశ్వరస్వామిని కార్తీక మాసంలో దర్శించి ఈ బిలంలోని నీటిని తలపై చల్లుకుంటూ సకలపాపాలు హరించి పునీతులవుతారని భక్తుల నమ్మకం.

# పద్మావతి నగర్ సోషైటి పై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలి

## - త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలి

**నంద్యాల,జూలై 30,ప్రభాతవార్త:**

నంద్యాల పట్టణ నడిబొడ్డున ఉన్న పద్మావతినగర్ సోషైటిపై వస్తున్న ఆరోపణలపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని పేదల ఆదీనంలో ఉన్న సర్వే నెం. 703లోని ప్రభుత్వ భూమిలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, జిల్లా కార్యదర్గ సభ్యులు రఘురాంమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతు ప్రైవేట్ స్థలాలకు భూముల విలువ పెరిగిందని, ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉంటే అక్కడ అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు పాఆల్పడుతున్నారని, అందులో భాగంగానే 22 ఏళ్ళ కిందట ఏర్పడిన పద్మావతినగర్ సోషైటి కేవలం 8 మంది కమిటీ సభ్యులతో నేడు 1456 మంది సభ్యులతో కమిటీ ఏర్పడిందని కాని ఏనాడు కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించకుండా అన్నదమ్ముల మధ్య ఆస్తి పంపకాఆలుగా ఏర్పాటు చేసుకొని కమిటీ సభ్యులకు తెలియకుండా మరొకరికి రిజిష్టర్ చేయడం ధుర్మార్గమైన చర్యఅని వారు తెలిపారు. పద్మావతినగర్ ప్రధాన కాలువ అయినటువంటి కె.సి.కెనాల్ పంట కాలువను కెసి కెనాల్ అధికారుల అవినీతి వలన మూసివేసి పెద్దపెద్ద భవనాలు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారని 2003లో సిపిఐ ఆధ్వర్యంలో భూస్వాములు ఆక్రమించిన ఖాళీగా ఉన్న సర్వే నెం. 703ప్రభుత్వ భూమిలో నీడలేని నిరుపేదలకు గుడిసెలు వేసుకుంటే అప్పటి కెసి కెనాల్ అధికారులు వాటిని తొలగించాలని కానీ సర్వే నెం.703లో ఉన్న ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు వచ్చి పక్కాపట్టాలు ఇచ్చారని పట్టాలు తీసుకున్న వారు అమ్ముకుంటున్నారని ఆరోపించారన్నారు. నంద్యాల పట్టణంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్న పోలీసులు అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారని ఇప్పటికైన జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనుంజయుడు, శ్రీనువాసులు, ఏ.సుబ్బరాయుడు, హుశ్శేన్‌బాష తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుప్రమాద బాధితుడికి.. జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆర్థికసహాయం



**వెల్దుర్తి,జులై30,ప్రభాతవార్త :**

వెల్దుర్తి పట్టణానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమాని మధు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలుకు తీవ్రగాయమై మంచాన పడ్డాడు.ఈ విషయం తెలుసుకున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు ఆదివారం మధు ఇంటికి వెళ్లి రూ.20వేలు ఆర్థికసహాయం అందించారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తామని వారు కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు శేఖర్‌చౌదరి,ఉపాధ్యక్షులు దామోదరయ్య, స్వామి, జాఫర్,డోన్ అధ్యక్షులుచంద్రశేఖర్,ఉపాధ్యక్షులు రంగారెడ్డి,వెల్దుర్తి మండల అధ్యక్షులు సుధాకర్‌నాయడు,అభిమాన సంఘం నాయకులు మనోహర్, హేమంత్, చిరు, అభితేజగౌడ్, శ్రీధర్‌నాయుడు,ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలపాడులో ఘనంగా మొహర్రం వేడుకలు

**చాగలమర్రి, జూలై 30, ప్రభాతవార్త:**

మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో మొహర్రం వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ముత్యాలపాడు గ్రామంలోని పలు పురవీధుల గుండా లాలుస్వామి ఊరేగింపు కన్నుల విందుగా జరిగింది.పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసుకుంటూ భక్తులు గంధం చల్లుకుంటూ స్వామి వెంట నడిచారు.అడుగడుగునా కులమతాలకు అతీతంగా ప్రజలందరూ లాలుస్వామికి ఫాతేహాలు నిర్వహించారు. లాలుస్వామి వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రమణయ్య ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# లాలుస్వామికి ప్రత్యేక పూజలు



**చాగలమర్రి,జూలై30,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో జరుగుతున్న మొహర్రం వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్‌లు శంకరమ్మ,నీటి సంఘం అధ్యక్షులు శేష రమేష్ కుటుంబంతోపాటు లాలుస్వామికి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరువురు కుటుంబాలు సతీసమేతంగా స్వామిని దర్శించుకుని ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు.అనంతరం కమిటీ వారు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.వారి వెంట వైసీపీ నాయకులు రహిమాన్,ఉపసర్పంచ్ ఓబులేసు,లక్ష్మినాయక్,ఎంపిటిసి వెంకటరాముడు, సుబ్బన్న,సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ కండెక్టర్ ఆకస్మిక మృతి

## - అంత్యక్రియలకు రూ.15వేలు ఆర్థిక సహాయం

**బేతంచెర్ల,జూలై30,ప్రభాతవార్త:**

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో నివాసముంటున్న ఎం.నూర్‌అహమ్మద్(49)అనే ఆర్టీసీ కండెక్టర్ శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో సమాచారం అందుకున్న బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ రవికిషోర్ రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అంత్యక్రియల కోసం అందించారు.ఆయనతోపాటు ప్రసాదరెడ్డి,సీఎన్ఆర్,సీఆర్ పుల్లయ్య,బీఎం బాషాలు నూర్ అహమ్మద్ భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





# నేటికి ఒక్క ఇంటి నిర్మాణమునకు నోచుకోని గుల్లదుర్తి



**గుల్లదుర్తి(కోవెలకుంట్ల),జూలై 30,ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఇళ్లు.. ఇన్ని ఇళ్లు.. నిర్మాస్తున్నామని గొప్పలు చెబుతన్నారు కాని గుల్లదుర్తిలో నేటికి ఒక్క ఇంటి నిర్మాణము కూడా జరుగలేదని జనసేవ నాయకులు సురేష్, గుర్రప్పలు అన్నారు.జనసేన అదినేత పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు జనగన్న ఇల్ల నిర్మాణమును రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పరిశీలన చేస్తున్నది అందులో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని గుల్లదుర్తి గ్రామంలో సైనికులు పర్యటించారు.అయితే అశ్చర్యము ఏమిటంటే అక్కడ 200ఇల్లు మంజూరు అయిన కూడా ఒక్క ఇంటి నిర్మాణము చేపట్టలేదని వారి పరిశీలనలో తేలిందని చెప్పారు.

# వడ్డె ఓబన్న ఆశయసాధనకు కృషి చేద్దాం



**నందికొట్కూరు,జూలై 30,ప్రభాతవార్త:** వడ్డె ఓబన్న ఆశయసాధనకై కృషి చేద్దామని అఖిల భారత వడ్డె ఓబన్న సేవాసమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు మంజల నరసింహ్ముడు పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా వడ్డె ఓబన్న సేవాసమితి ఆధ్వర్యంలో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యచరణ గురించి వివరించారు. నంద్యాల జిల్లో అధ్యక్షులు బీ.వి.యన్.రాజు మాట్లాడుతు జిల్లా గ్రామ స్థాయి, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి వడ్డెర్ల అభివృద్ధికి పాటు పడాలని అప్పుడే ఐ కాన్ ఓబన్న ఆశయాలు నెరవేర్చ వచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు సంపంగి శివకృష్ణ, ఆర్గనైజేషన్ సెక్రటరీ మల్లికార్జున,నియోజవకవర్గం అధ్యక్షులు శివమని, పట్టణ అధ్యక్షులు కేతానా సురేష్, మల్యాల మధు, తిక్కస్వామి, రాజు, నాగరాజు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలకేంద్రంలో..ప్రైవేటు పాలు..

**పత్తికొండ,జూలై 30,ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రభుత్వ పాలకేంద్రంలో ప్రైవేటు పాలు విక్రయించడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో గుత్తిరోడ్డులో ఉన్న ప్రభుత్వ(విజయ పాల సంస్థ) పాల కేంద్రంలోని ఫ్రిజ్‌లో తిరుమల పాలు,పెరుగు దర్శనమిచ్చాయి. ప్రభుత్వ పాలలో ప్రైవేటు పాలు కలిపి కల్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. విజయ పాలు స్వచ్ఛంధంగా రైతుల నుండి పాలు సేకరించి ల్యాబ్ టెస్ట్ చేసి పాలడైరీ ద్వారా పాలు,పెరుగు వినియోగదారులకు అందిస్తుందని అయితే ఇందులో తిరుమల పెరుగు ప్యాకెట్లు కనిపించడం ఏమిటని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పాల కేంద్రాల్లో ఇలా జరుగుతుందా అనే అనుమానులు ప్రజలలో రేకెత్తిస్తున్నాయి. విజయ పాలలో తిరుమల పాలు,పెరుగు ఎక్కడి నుండి వచ్చిందో ప్రభుత్వ పాల కేంద్రంలో పనిచేసే వారు తెలపాలని ప్రజలు కోరుతున్నారు. లేదా విజయ పాలు,పెరుగు అమ్మేవారు వారిమీద నమ్మకం లేక ప్రైవేటు పాలు,పెరుగును తీసుకొచ్చుకున్నారా..అనేది తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రైవేటు తిరుమల పాలు తీసుకొచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇలాంటి కల్తీ వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరారు.



# కొండాపురము చర్చకి భూమా అఖిలప్రియ వర్గీయులు3.5 లక్షల విరాళం

**(కొండాపురము)కోవెలకుంట్ల, జూలై 30,ప్రభాతవార్త**

దొర్నిపాడు మండలంలోని కొండాపురము గ్రామంలో ఉన్న చర్చి పుర:నిర్మాణమునకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వర్గీయులు పైడాల సోదరులు రూ 3.5లక్షల విరాళంను అందించారు. గ్రామంలో ఉన్న భూమా వర్గానీకి చెందిన పైడాల వెంకటసుబ్బారెడ్డి కుమారుడు పైడాలమస్తాన్‌రెడ్డి,పైడాల అంకిరెడ్డి కుమారుడు పైడాలహేమపవన్‌రెడ్డిలు కలిసి రూ 3లక్షలు విరాళం అందించారు .అలాగే అదివారము చర్చి ప్రారంభోత్సవము చేస్తుండగా కార్యక్రమమును వారు హాజరై కూడా మరో 50000వేల అందించారు. ఈకార్యక్రమంలో చెవ్వాశివరెడ్డి చెవ్వాఅమర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



# మణిపూర్ హింసకాండకు నిరసనగా ర్యాలీ



**ఆలూరు, జూలై 30,ప్రభాతవార్త**

మణిపూర్‌లో కుకీ తెగ(క్రిస్టియన్లు)ప్రజల ప్రాణాలపై,మానాలపై,ఆవాసాలపై, ప్రార్థన మందిరాలపై బహిరంగంగా మతోన్మాద మైతి హంతక మూకలు కొనసాగిస్తున్న హింసకాండను నిరసిస్తూ ఆదివారం మొలగవల్లి కొట్టాల గ్రామంలో వందలాది మంది దళిత,క్రైస్తవులు భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిఎస్ఐ చర్చిసంఘం కాపరి సత్యానందం భాస్కర్ ప్రార్థన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సురేష్‌బాబు,పత్తికొండ ప్రసాద్ అధ్యక్షతన చేపట్టారు. సడలకుండ కదంతొక్కుతూ నేను సైతం అంటూ ప్లేకార్డులను ప్రదర్శిస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో 289చర్చిలను విధ్వంసాలకు పాల్పడడమే కాకుండ ఇద్దరు మహిళలపై వాసవికంగా అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించడం 140కోట్లమంది భారతీయులకు తలవంపు అన్నారు. కేంద్రం భాధ్యత వహించి మణిపూర్‌లో మంటలు ఆపాలని కోరారు. మణిపూర్ హింసకాండపై 'సిట్' ఏర్పాటు చేసి దోషులను చట్టపరంగా శిక్షించి,దళిత, గిరిజన,ముస్లిం,మైనార్టీ,క్రైస్తవులకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దేవపుత్ర,ఆదశీర్వాదం,ఆర్కే బుజ్జి,దాసప్ప, ఆనందు,ధర్మన్న,ఎస్ ఆంజనేయ,ఎస్ మల్లేష్,నేమకల్ బాబు,యవ్వనస్తులు దేవదాసు,ఎస్ బెన్నీ,ప్రతాప్,విజయ్‌కుమార్,గోపాల్,సునీల్,రవి,ఇమ్మానియేల్, స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాలమల్లేశ్వరుడికి పూజలు



**హొళగుంద, జూలై 30,ప్రభాతవార్త**

మండలంలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మల్లయ్య స్వామి,మహేష్ స్వాములు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం, బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. అలాగే కొంతమంది భక్తులు సాష్టాంగ నమస్కారం చేస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ హక్కుల సాధన కోసం కృషి

**పత్తికొండ, జూలై 30,ప్రభాతవార్త**

ఏపిఆర్ఎస్ ఆద్వర్యంలో పత్తికొండ నూతన రెవెన్యూ డివిజన్ హక్కుల సాధన కోసం కృషి చేస్తామని పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు బి నాగరాజు,అసోసియేషన్ ప్రెసిడెంట్ జి బాబు,ఎలక్షన్స్ ఎన్నికల అధికారి రజనీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, వలిభాష, ఉపాధ్యక్షులు టిఎండి హుస్సేన్‌లు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏ సమస్య వచ్చినా సమ్యలను పరిష్కరించేందుకు పోరాటం చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విఆర్ఏలు,విఆర్ఓలు,ఆర్ఐలు,తహశీల్దార్లు ,సీనియర్ అసిస్టెంట్లు,జూనియర్ అసిస్టెంట్లు సమస్యలపై నిరంతరం ఏపిఆర్ఎస్ ఉద్యోగ సమస్యలపైన ఉద్యోగ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ నూతన డివిజన్‌లో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ పరిధిలో ప్రతి మండలంలో సమావేశాలు,సభలు సమస్యలను వివరించడానికి రెవెన్యూలో పనిచేస్తున్నటువంటి అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడికి తట్టుకోలేక రెవెన్యూలో సమస్యలు సతమతమవుతున్నాయన్నారు. హక్కుల సాధన కోసం ప్రతి రెవెన్యూ ఉద్యోగి సమస్యలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడుగా బి నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున,ఉపాధ్యక్షులుగా రఘురాంరెడ్డి, ఈరమ్మ,బసవరాజు గౌడ్,కార్యదర్శులుగా తల్లారి రంగస్వామి,కె రామాంజనేయులు, బాలరాజు, నాయక్,కోశాధికారిగా భీమేష్,ఈసిమెంబర్లు వీరేష్,నబీరసూల్,డిసిమెంబర్లు సుదర్శన్,రవికుమార్,నెట్టికంటయ్య,మల్లేష్ తదితరులున్నారు.

# చలో విజయవాడను జయప్రదం చేయండి

**పత్తికొండ, జూలై 30,ప్రభాతవార్త**

ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో ఆగస్టు 7న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి భీమలింగప్ప,ఏపి రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు కారన్న,పెద్దఈరన్నలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో చలో విజయవాడ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తరహాలో ఏపిలోకూడా ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు సాగు సాయం అందించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫారసుల ప్రకారం రైతులు పండించిన పంటలకు చట్టబద్దత కల్పించాలన్నారు. డిమాండ్ల సాధనకై ఆగస్టు 7న తలపెట్టిన చలో విజయవాడను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్,కృష్ణయ్య,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,ప్రజా సంఘాల నాయకులు రంగన్న,మాదన్న,రాజప్ప,నాగిరెడ్డి,భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రను జయప్రదం చేయండి

## - రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి

**దేవనకొండ, జూలై 30,ప్రభాతవార్త**

ఆదోని నుండి కర్నూలు వరకు ఆగస్టు 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని,జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరుతూ సిపిఎం నిర్వహించిన మహా పాదయాత్రను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ఏడాది రైతులేసిన అన్ని పంటలకు ఇన్‌పుట్ సబ్సీడీ అందించాలని,నకిలీ విత్తనాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుల ఆత్మహత్యలు నివారించి అప్పుల భాదతో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన రైతులకు రూ.20లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించి రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేసి ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య.. మాటలయుద్ధం



- సభలో రాజకీయాలు చేస్తే చర్యలు తప్పవు
- వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

పెద్దకడబూరు,జూలై 30,ప్రభాతవార్త:మండల సర్వసభ్య సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ప్రజా సమస్యలపై మాట్లాడకుండా రాజకీయాలు మాట్లాడుతూ ..సభను పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని ఎంపిపి శ్రీవిద్య అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి శ్రీవిద్య అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభం నుండే అధికార వైసిపి ప్రతిపక్ష సభ్యులు టిడిపి మధ్య మాటలయుద్ధం జరిగింది.ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ వాగ్వివాదానికి దిగారు.దీంతో సమావేశం చివరివరకు వాడివేడిగా జరిగింది. హనుమాపురం ఎంపిటిసి సభ్యులు నరవ శశిరేఖ సర్పంచ్‌ల నిధులపై మాట్లాడుతుండగా జోక్యం చేసుకున్న వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి మీకు సంబంధం లేని విషయం సభలో మాట్లాడవద్దని ఏవైనా ప్రజా సమస్యలపై మాట్లాడాలన్నారు.తనకు అన్ని అంశాలపై మాట్లాడేహక్కు ఉందని తనను మాట్లాడకుండా ఎలా అడ్డుకుంటారని శశిరేఖ పురుషోత్తంరెడ్డితో వాగ్వివాదానికి దిగారు.వైసిపి ప్రభుత్వంలో సర్పంచ్‌లకు నిధులు లేక అభివృద్ధి కుంటు పడిందని కనీసం గ్రామాల్లో డ్రైనేజీల్లో చెత్తకూడా తీయలేకపోతున్నారని శశిరేఖ సభ దృష్టికి తీసుకువచ్చారు.టిడిపి ప్రభుత్వం సర్పంచ్‌లకు చేసిన అన్యాయం వల్లే ఈరోజు తమకు ఈ పరిస్థితి నెలకొందని పెద్దకడబూరు సర్పంచ్ రామాంజినేయులు అన్నారు.టిడిపి వారు చేసిన పాపాలను కడగడానికే తమకు సమయం సరిపోయిందని ఇక గ్రామాలను ఎక్కడ అభివృద్ధి చేస్తామని రామాంజినేయులు ఘాటు వ్యాఖ్యలు చేశారు.సర్పంచ్‌లకు నిధులు విడుదల చేయాలని సర్పంచ్‌లు కర్నూలులో ధర్నా చేసిన కార్యక్రమంలో పెద్దకడబూరు సర్పంచ్ కూడా ఉన్నారని అది మరచిపోతే ఎలా అని శశిరేఖ గుర్తుచేశారు.ఇరు పార్టీల సభ్యుల మధ్య మాటామాటా పెరిగి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో సభలో కొంతసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది.జోక్యం చేసుకున్న ఎంపిపి శ్రీవిద్య ప్రతిపక్ష సభ్యులు శశిరేఖ అన్ని గ్రామాల సమస్యలు ఆమె ఒక్కటే మాట్లాడితే మిగతా సభ్యులు నోరు మూసుకొని కూర్చోవాలా అని ప్రశ్నించారు.ఆమె పరిధిలో అంశాలు మాత్రమే మాట్లాడాలని లేకపోతే ఇష్టం వచ్చినట్లు సంబంధం లేని విషయాలు మాట్లాడుతూ రాజకీయం చేసి సభను పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచ్‌లకు సకాలంలో నిధులు రాకున్నా ఎంఎల్ఏ,ఎంపిపి,జడ్పిటిసి గ్రాంట్‌ల ద్వారా నిధులు మంజూరుచేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఇకనుంచైనా సభ్యులు సభా నిబంధనలు తెలుసుకొని మాట్లాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు రాజేశ్వరి,రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి,వైస్ ఎంపిపిలు ముత్తమ్మ,ఇర్ఫాన్ వివధ శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## సభలో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు.

పెద్దకడబూరు,జూలై 30,ప్రభాతవార్త:



ఆదివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికార పార్టీ సభ్యులు నన్ను మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నారని, నీకు మాట్లాడే అర్హత లేదని వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి పదేపదే మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని టిడిపి నాయకురాలు, హనుమాపురం ఎంపిటిసి సభ్యురాలు నరవ శశిరేఖ అన్నారు.సభ అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజలచేత ఎన్నుకున్న నాకు సభలో మాట్లాడే అర్హత లేదని చెప్పిన పురుషోత్తంరెడ్డి అసలు సభకు వచ్చే అర్హత ఆయనకు లేదని అన్నారు.వ్యవసాయ సలహా మండలి హోదాలో సభకు ఎలా వస్తారని ఆమె ప్రశ్నించారు.ఏదయినా మాట్లాడాలంటే సభ అధ్యక్షురాలి హోదాలో ఎంపిపి మాట్లాడాలని ఇలా సభ్యులు కానివారు మాట్లాడడం డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అయితే లేదన్నారు.అధికార పార్టీ సభ్యులు పురుషోత్తంరెడ్డి ఏ రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారో ఆయనకే తెలియాలన్నారు.ఇకనుంచైనా ఎంపిపి శ్రీవిద్య సభను హుందాగా నడపాలన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

– డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి

బేతంచెర్ల,జూలై30,ప్రభాతవార్త:



రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఆదివారం అన్నారు.నగర పంచాయతీ పరిధిలోని 6వ వార్డు నందు టీడీపీ ప్రవేశపెట్టిన



భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమం పోలూరు బ్రదర్స్ వెంకటేశ్వరరెడ్డి, రాఘవరెడ్డిల అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ 5కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలన్ని తప్పక నెరవేరుస్తుందని ఆయన వివరించారు.ఇందులో భాగంగా స్త్రీలకు ప్రవేశపెట్టిన మహాశక్తి పథకంలోని తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది చదువుతన్న అంత మందికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు,దీపం పథకం ద్వారా కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మరియు మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించి స్త్రీలను మహాశక్తిగా తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు.అలాగే మిని మేనిఫెస్టోలో ప్రకటించిన ఇతర పథకాల గురించి ఆయన వివరించడం జరిగింది.టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిలు మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలేష్ చౌదరి,డోన్ నియోజకవర్గం బీసీసెల్ అధ్యక్షుడు ఎర్రమల్ల నాయుడు,ముస్లిం నాయకులు జాకీల్లాబేగ్,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్,క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు,జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబెన్,కౌన్సిలర్లు పోలూరు ఆదిలక్ష్మి,రామాంజనేయులు,రామగోపాల్,నియోజకవర్గ వాణిజ్య కమిటీ అధ్యక్షులు రేగటి బీమారెడ్డి,జవాజీ వెంకటేశ్వర్లు,టైలర్ రాముడు,అరుణ్ కుమార్,ఫయాజ్,మున్నా,రామ్మూర్తి,వంశీకృష్ణ,ఆవుల రామకృష్ణ, నారాయణ స్వామి, యుగంధర్ బాబు,గూటం శివ,చింతకాయల విజయ్‌కుమార్, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుచి, శుభ్రతతో ఆహారాన్ని తయారు చేస్తే ఆరోగ్యానికి మంచిది

– హోటల్స్ అసోసియేషన్ సమావేశంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోనిలీగల్, జూలై30, ప్రభాతవార్త ;

ప్రతీ హోటళ్లలో ఆహారాన్ని రుచి, శుభ్రతతో తయారు చేస్తే ఆరోగ్యానికి మంచిదని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి హోటల్స్ యజమానులకు సూచించారు. ఆదివారం పట్టణంలోని ద్వారకా ఫంక్షన్‌హాల్‌లో ఏపీ హోటల్స్ అసోసియేషన్ ఆదోని వారి ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రేణుకాంబ రాజుస్వామి, గౌరవ సలహాదారులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్, శివన్న, కోశాధికారిగా రమేష్, రాష్ట్ర హోటతల్ అధ్యక్ష అసోసియేషన్, ఉపాధ్యక్షులుగా ఆవకాయ శ్రీనివాసులతో పాటు కొంతమంది సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హోటల్స్, లాడ్జిల యజమానులు చాలా ఓపికతో ఉండాలన్నారు. కష్టమర్లను గౌరవించాలని, వారే వ్యాపారానికి కీలకమైన వారన్నారు. అందరికీ ఉపాధి కల్పించే దిశలో ముందుకు సాగాలన్నారు. సమస్యలు వస్తే సానుకూలంగా పరిష్కరించుకోవాలన్నారు. హోటల్స్ రంగాన్ని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీగా గుర్తించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ఎంబీ అన్ను, భీమలింగప్ప, ఎమ్మిగనూరుకు చెందిన రాముడు, కొండయ్యచౌదరి, కంట్రోల్ జిల్లా కార్యదర్శి విజయసాయి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ హనుమంతరావు, గౌరవ అధ్యక్షులు పురుషోత్తం, ఆదోని నాయకులు బసవన్నగౌడ్, వీరేష , కౌన్సిలర్ సందీప్‌రెడ్డి, ఆయా హోటళ్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యాలయమా..? యంత్రాల గిడ్డంగినా..!



కోవెలకుంట్ల,జూలై 30,ప్రభాతవార్త

విద్యాలయాలు దేవాలయాలాంటి అంటే దేవాలయాలంటే ఎంతో పవిత్ర కలిగి ఉంటాయి.అలాంటి వాటిని నేడు చాలాచోట్ల అపవిత్ర పరుస్తున్నారు. విద్యాలయాల్లో బ్రహ్మదేవుడి సతీమణి అయిన సరస్వతీ కొలువు అయి ఉంటాది అంటారు కాని అలాంటి విద్యాలయాల్లో యంత్రాలు నేడు యంత్రాలు దాచే గోడౌన్‌గా మారుతున్నాయి.అ పవిత్రమైన వాటిని నిత్యము అందులో పని చేస్తున్న ఉన్నత అదికారులు చూస్తున్నారు. కాని ఏ నాడు అవి ఇక్కడ ఎందుకు ఉన్నాయనిగాని ఎవరికి చెందినవని కాని ఏనాడు ప్రశ్నించిన దాకనాలు లేవు. ఈకాలేజికి నెలకొల్పి వారికి సంబందించిన ,కాలేజికి స్థలము ఇచ్చిన దాతల పోటోలు అయిన కనిపించవు కాని ఈ యంత్రాలు మాత్రమే దర్శనము ఇస్తున్నాయి.అలాంటి సంఘన కోవెలకుంట్ల పట్టణంలో ప్రభుత్వం బొమ్మిడాల డిగ్రీ కాలేజిలో చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల పట్టణశివారులో బొమ్మిడాల ప్రభుత్వం డిగ్రీ కాలేజిని ప్రభుత్వం నడుపుతుంది.ముందుగా వాసవీ బొమ్మదాల డిగ్రీ కాలేజిగా ఉండేది .అయితే అది ప్రభుత్వంలో విలీనము కావడముతో దానికి సంబందించిన స్థలము భవనాలు ప్రభుత్వమునకు అప్పగించడముతో దానికి బొమ్మిడాలవారి పేరుతోనే బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కాలేజిగా కొనసాగిస్తున్నారు.ఇక్కడ వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ఎంతో పవిత్రముగా పూల మొక్కలు పండ్ల మొక్కలు ఉండాల్సిన విద్యాలయంలో ఓ ప్రవేటు వ్యక్తికి సంబందించిన యంత్రాల పరికరాలు దర్శనము ఇస్తున్నాయి. అవి కూడా ఎక్కడో మూలనో లేక కాలేజి వెనుక బాగానో లేవు. ఎకంగా ప్రదాన రహదారి కాలేజి ఎంట్రీలోని గేటు పక్కలోనే ఈ యంత్రాలు దర్శనము ఇస్తున్నాయి. అంటే ఇది విద్యార్థులు విద్యను అభ్యసించే కాలేజినా? లేక యంత్రాలు దాచి ఉంచే గోడౌనా; అనే అనుమానము కులుగుతుంది. కాలేజి ఎంట్రీలో ఎంతో అద్భుతముగా పూలమొక్కలు,పండ్ల మొక్కలు ,హృదయానికి హత్తుకునే పూలకుండీలు ఉండాల్సిన చోట ఏకంగా ఇలాంటి యంత్రాలు ఎలా అనుమతి ఇచ్చారనేది వేల ప్రశ్నలకు సందేహముగా మారింది.అంటే కాలేజి లోపలకు అడుగుపెట్టితే అహ్లాదానికి బదులు అక్కడకు విద్యను బోదించాడానికి వచ్చే లెక్చరర్లు, విద్యార్థులు ముందుగా వీటిని చూసి దర్శనము చేసుకుని కాలేజి క్లాసు రూములోకి వెళ్లాలా? కాలేజిలకు యుజిసి నుండి లక్షల రూపాయలు నిదులు విడుదల అవుతాయి అ నిదులతో కాలేజిని ఎంతో సుందరముగా తీర్చిదిద్దాల్సి ఉంది కాలేజి ఇక్కడ అవేవి కనిపించవు కాని క్యాంపస్సులోకి అడుగు పెట్టితే చాలా ఈ యంత్రాలను చూసుకుంటు లోపలికి వెల్లాల్సిన దుస్తితి దాపురించింది. దీనిపై యుజిసి అయిన చర్యలు తీసుకుని కాలేజి క్యాంపస్సులో అనదికార వ్యక్తుల యంత్రాలను తొలగించాలని కోరుతున్నారు.



## నేడు జగనన్న చెబుదాం : స్పందన

**నంద్యాల విద్య,జూలై 30,ప్రభాతవార్త:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కారించేందుకు ఈ నెల 31న పట్టణంలోని కలెక్టరేట్‌లోని వై.ఎస్.ఆర్.సెంటీనరీ హాలులో విన్నూత్న తరహాలో జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులందరు సోమవారం ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండలం నియోజకవర్గం, డివిజన్ స్థాయిలో కూడా యధాతథంగా జగనన్నకు చెబుదాం– స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

## సౌమ్య గిఫ్ట్స్ షోరూంను ప్రారంభించిన యం.పి. పోచా



నంద్యాల,జూలై 30,ప్రభాతవార్త:

పట్టణంలోని టిటిడి రోడ్‌లో అధునాతన గిఫ్ట్స్ఆర్టికల్ షోరూంను నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మనందరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా యం.పి. మాట్లాడుతు వేగంగా అధభివృద్ధి చెందుతున్న నంద్యాల పట్టణంలో ఇలాంటి లేటెస్ట్ వెరైటీలతో కూడిన గిఫ్ట్స్ షోరూం ఏర్పాటు చేయడం అభినంధనీయమన్నారు. నాణ్యతతో కూడిన ఆర్టికల్స్‌ను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి రఘువీర్, దండు వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, అన్నెం శ్రీనువాసరెడ్డి, రోటరీ పాఠశాల కరస్పాండెంట్ డి.వి.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను పూజిస్తే దైవము మన వెంటనే : తాతిరెడ్డి

నంద్యాల, విద్య,జూలై 30,ప్రభాతవార్త

వృదాప్యముతో ఉన్న తల్లిదండ్రులు పిల్లలకు దైవముతో సమానులు వారిని పూజిస్తే మన అరాదించే దైవము మన వెంటనే ఉంటారని తెలుగు దేశం నాయకుడు లాయరు తాతిరెడ్డి.తులశిరెడ్డి అన్నారు. అదివారము స్థానిక అర్కె ఫంక్షన్‌హాలు నందు శ్రీకాళీమాతసేవా సమాజము అద్వర్యంలో వయోవృద్ధుల అత్మీయ సమావేషము నిర్వహించారు ఇందులో లాయరు తాతిరెడ్డి తులశిరెడ్డి పాల్గొని వృద్దులను సన్మానించారు .అనంతరము అయన మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు దైవముతో సమానము అన్నారు. తల్లిదండ్రులకు మించిన దైవము లేరని పెద్దలు చెబుతారు. అందుకే నాడు వయోవృద్ధులు అదరించడముతోనే ఎంతో కాలం జీవించే వారు. కాని నేటి కంప్యుటరు కాల ంలో అంతా కల్తీమయుం చివరకు మనుషులు కూడా కల్తీగా మారారని చెప్పారు. ఎక్కడో ఉన్న కొండలకు, గుడులకు వెళ్లి మొక్కులు తీర్చుకుంటారు కాని ఇంటిల్లో ఉండి తాము భూమిమీద అడుగు పెట్టడానికి కారణమైన తల్లిదండ్రులను తిరస్కరిస్తున్నారని చెప్పారు. పాచాత్య దేశాల అలవాటులు మన ఇండియాలోకి వచ్చాయని చెప్పారు. వృద్దులు బారమని వారికి ఏ వృదాపశ్రమాల్లో వదులుతున్నారని చెప్పారు. అలాంటి అలవాటు సాద్యమైనంత వరకు మనుషులు అయిన మనము మానుకోవాలని చెప్పారు.అలా చేస్తే మానవ జన్మకు అర్థము లేదని చెప్పారు. ముఖ్యంగా మీరు ఈ రోజు తల్లిదండ్రులు మీకు బారమని ఎక్కడో వదలితే రాబోవు కాలంలో మీ గతి ఏమిటో ఒక్క సారి అలోచించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎల ఎన్ బాబూరావు, ఎల్లసుబ్రమణ్యం, సము ద్రాల నాగరాజు, ఏఎన్‌పార్థసార్థిమాజీ కౌన్సిలర్ పటాన్‌జాకీరు,జూనియర్ న్యాయవాదులు, టిటిఅర్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# మణిపూర్ ఘటనపై.. ఆత్మకూరులో శాంతి ర్యాలీ విజయవంతం



ఆత్మకూరు జులై 30 ప్రభాతవార్త

మణిపూర్ లో గిరిజనులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ క్రైస్తవ దళిత ఎమ్మార్పీఎస్ మాల మహానాడు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో జరిగిన మార్కెట్ యార్డ్ నుండి గౌడు సెంటర్ పాత బస్టాండ్ వరకు భారీ ఎత్తున ప్రజలు పాల్గొని శాంతి యువత ర్యాలీని విజయవంతంగా కొనసాగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశంలోని మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న గిరిజనుల పై దాడులను ఖండిస్తున్నామని అన్నారు. నిందితులను వెంటనే శిక్షించాలని పేర్కొన్నారు. గిరిజనులకు వెంటనే రక్షణ కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు దేశంలో ప్రజలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం పాటిస్తే మణిపూర్ లాంటి సంఘటనలు మరెన్నో రాష్ట్రాలకు కొనసాగే అవకాశాలు నిండుగా కనిపిస్తున్నాయని దేశంలో మహిళలను గౌరవించే సంప్రదాయం ఒక భారతదేశానికి ఉందని అన్నారు అలాంటి భారతదేశంలో మహిళలపై దారుణమైన ఘటనలు చేస్తుంటే బిజెపి ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం సరైంది కాదని ప్రశ్నించారు దేశంలో జరుగుతున్న ఎన్నో అరాచకాలు మరియు కుల మతాల మధ్య జరుగుతున్న విధ్వంశాలపై ప్రశ్నించే వారు కరువయ్యారని తెలియజేశారు ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు పునరుద్ధరణ కాకుండా కేంద్ర పాలిత రాష్ట్రాలు సన్నద్ధం కావాలని వక్తలు తెలియజేశారు . ఈ కార్యక్రమం నందు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంఎస్పి నాయకులు చిలక రాబిన్సన్ బాసిపోగుల దరగయ్య, నాగ శేషులు మాలమహానాడు నాయకులు మల్లయ్య, ఆర్ వై ఎస్ నాయకులు శీలం శేషు, ఆల్ డినామినేషన్ ఆడినామినేషన్ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు రమేష్ జయరాజు సుధాకర్ భారీ సంఖ్యలో దళిత క్రైస్తవులు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

